ప్రజాశక్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఎనర్జీ ఆడిట్ తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి ఫీడర్ ఎనర్జీ ఆడిట్ విధిగా చేయాలని, అధికారులు ఎనర్జీ ఆడిట్‌పై రివ్యూ చేసుకోకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం వాటిల్లుతుందని దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్య పేర్కొన్నారు. శనివారం విద్యుత్ భవన్‌లో జిల్లా అధికారులతో ఎనర్జీ ఆడిట్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆయన అధికారుల నుద్దేశించి మాట్లాడుతూ ఒక ఫీడర్‌లో మన సంస్థ నుండి ఎంత కరెంటు ఇస్తున్నాము దానిగి తగట్టు మనకు రెవిన్యూ వస్తుందా లేదా అనేది ఎనర్జీ ఆడిట్ లో తెలుసుకోవచ్చు అని తెలిపారు.. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వి.విజయన్ గారు, జిల్లా సూర్యఘర్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ లక్ష్మీ నారాయణ, (శ్రీధర్, జెనర్జీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బాలాజీ(కార్పొరేట్ ఆఫీస్),అల్తాఫ్, మునీంద్ర, శీనయ్య అసిస్టెంట్ ఇంజనీర్స్ మొహాబాత్ సింగ్ తేజ శతి,ప్రసన్న, ధన లక్ష్మీ, విజయలక్ష్మి, వెంకట స్వామి పాల్గొన్నారు.

పసిడి పరుగులు..!

◆ఆనందం..ఆందోళన

◆సామాన్యులకు ఇక బంగారం కలే

◆అంతర్జాతీయ నేపథ్యం

బంగారం రోజు రోజుకు పెరుగుతూ...తగ్గుతూ... వస్తుంది. ఇటీవల పది గ్రామలు బంగారం లక్ష రూపాయలు దాటేసింది.. ఇప్పుడు అటు, ఇటుగా ఊగిసలాడుతోంది.. అంతర్జాతీయంగా చైనా, అమెరికా దేశాల్లో పన్నుల నేపథ్యంలో ధరల నియంత్రణ లేకుండా పోతున్నాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి.. నెల్లూరు నగరంలో మేకింగ్‌పై ఆధారపడుతోన్న బంగారు తయారీదారులు ఆందోళనలు చెందుతున్నారు. ఇప్పటికే బంగారు కొనుగోలు చేసి దాచిపెట్టుకున్నవారు ధరలను చూసి ఆనందపడుతున్నారు. వివాహాలు, ఇతర శుభకార్యాలయాలకు బంగారం కొనుగోలు చేయాల్సిన వారు ఆందోళన చెందుతున్నారు.సామాన్య ప్రజలకు ఇక బంగారం ఒక కలగానే మిగిలే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే పది గ్రామాలు రూ.1.50 లక్షలు దాటినా ఆశ్చర్యం లేదని వ్యాపారవర్గాలు అంటున్నాయి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బంగారం ధరలు రోజు రోజుకు భయపెడుతున్నాయి. ఇటీవల కాలంలో భారీగా ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాయ మార్కెట్‌లో పన్నుల నేపథ్యం, యుద్ధం, తదితర అంశాలతో ముడిపడి బంగారు ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. 1998లో సవర బంగారం ధర రూ.3500, 2002 నాటికి సవర రూ.6 వేలు, ఇప్పుడు ధర సవర రూ. 78 వేలు జనాలా ఊహకే బంగారం అంతుచిక్కడం లేదు. నెల్లూరు బంగారు మార్కెట్ చాలా పెద్దది ఇక్కడే మేకింగ్ ఎక్కువ జరుగుతుంది. ఇక్కడ నుండే చెన్నయ్ ఇతర ప్రాంతాలకు తయారీ చేసిన బంగారం సరఫరా చేస్తారు. ముడి బంగారం తెచ్చుకొని, వస్తువులు తయారీ చేసి పెద్ద పెద్ద షాపులకు అందజేస్తారు. నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా బంగారం వ్యాపారం బాగానే జరుగుతుంది. ఇటీవల కాలంలో నగరంలోని చిన్న చిన్నషాపులు దెబ్బతిన్నాయి. కార్పొరేట్ బంగారం షాపులు వెలశాయి. లలితా జ్యూవెలరీ, కళ్యాణ్ జ్యూవెలరీ, జయాలుక్కాస్, టాటా గోల్డ్ వంటి కార్పొరేట్ కంపెనీలతోపాటు , నగరంలోని అనేక మంది వ్యాపారులు పెద్దపెద్ద మాల్స్‌లో వ్యాపారాలు చేస్తున్నారు. తరుగులు, కూలీలు లేవంటూ ఆఫర్లు ఇస్తున్నారు. చిన్న చిన్న బంగారు వ్యాపారుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది.నెల్లూరు నగరంలో కొందరు వ్యాపారులు జిఎస్‌టి, ఇతర బిల్లులు లేకుండా బంగార వ్యాపారాలు చేసి, మోస పోయి రికార్డులు లేక పోలీసు స్టేషన్‌కు తిరుగుతున్న వారు ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో ఇటీవల కాలంలో బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇటీవల పది గ్రామలు బంగారం ధర ఏకంగా రూ 1.05 లక్షలకు చేరి రికార్డు సృష్టించింది. తరువాత రోజు కొద్దిగా

తగ్గింది. తాజాగా 24 క్యారెక్ట్ బంగారం రూ.9820 ఉంది. పది గ్రామలు రూ.98.210 పలుకుతోంది. 916 ధర సవర రూ.72016 ఉంది. ఈ ధరలతో ఒక్కసారి బంగారు షాపులు వెలవెల పోతున్నాయి. సాధారణ జనం బంగారం షాపులకు వెళ్లాలంటే భయపడిపోతున్నారు...

ఆనందం..ఆందోళన..!

బంగారం ధరలు రోజులు రోజుకు పెరగడం పట్ల కొందరు ఆనందం వ్యక్తం చేస్తుండగా, మరి కొందరు తీవ్రమైన ఆందోళన నెలకొంది. ఇప్పటికే బంగారం కొనుగోలు చేసి పెట్టుకున్నవారు ధరల పట్ల సంతోషపడుతున్నారు. పిల్లల పెళ్లిలు చేయాల్సిన తల్లిదండ్రుల్లో మాత్రం ఆందోళన కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు బంగారం కొనుగోలు చేసి వివాహాలుచేయాల్సిన తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే బంగారం జోలికి వెళ్లే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పటికే కళ్యాణ మండపాలు, వీడియో, డెకరేషన్, భోజనాలు వంటి ఖర్చులతో అల్లాడుతోన్న అమ్మాయిల తల్లిదండ్రులు బంగారం అడ్డూ అదుపు లేకుండా పెరగడంతో బంగారం పేరు ఎత్తితేనే భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో అమ్మాయిలు సిల్వర్ వస్తువుల వైపు చూస్తున్నారు. సిల్వర్ ఆభరణాలకు బంగారం కోటింగ్ వేసే అమ్మేషాపులు నగరంలో రోజు రోజుకు పెరుగుతు న్నాయి. కొనసాగితే బంగారం వ్యాపారాలు దెబ్బతి నడంతోపాటు, సామా న్యులకు బంగారం కలగానే మిగిలిపోతుంది..

మరింత పెరిగే అవకాశం ఉంది

లక్ష్మణ్ బంగార వ్యాపారి

బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇవి మరింత పెరిగే అవకాశాలున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలతో చిన్న చిన్న షాపులకు, పెద్దషాపులు వ్యాపారాలు ఉండడం లేదు. మేకింగ్ పరిశ్రమ దెబ్బతింటుంది. పరిస్థితి ఇలానే ఉంటే పది గ్రామాలు రూ.1.50 లక్షలకు చేరినా చెప్పలేం. పెద్ద పెద్ద షాపులకే వ్యాపారాలు లేవు. పరిస్థితులు అర్థం కావడం లేదు. ఇలాగే ఉంటే బంగారం వ్యాపారం దెబ్బతినడం ఖాయం.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో 'మత్స్యకార సేవలో' పథకం ద్వారా 12239 మంది మత్స్యకారులకు రూ.24.47 కోట్లు నగదును వారి బ్యాంకు ఖాతాలకు ముఖ్యమంత్రి జమచేసినట్లు జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం బీచ్ నుంచి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు 'మత్స్యకార సేవలో' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి మత్స్యశాఖ అధికారులు, మత్స్యకార సంఘ నేతలు, మత్స్యకారులు వర్చువల్‌గా వీక్షించారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడారు. జిల్లాలో సముద్రతీర ప్రాంత నియోజకవర్గాల్లెన కావలి, కోవూరు, సర్వేపల్లి, కందుకూరు నియోజకవర్గాల్లో అర్హుల్లెన మత్స్యకారులకు రూ.20వేలు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నట్లు చెప్పారు. కావలిలో 4778 మంది, కోవూరులో 3102 మంది, సర్వేపల్లిలో 1887 మంది, కందుకూరులో 2472మంది మత్స్యకారులకు వేటనిషేధకాల భతి అందజేస్తున్నట్లు చెప్పారు. మత్స్యశాఖ అధికారులు చాన్‌బాషా, శ్రీనివాసులు, మత్స్యకారసంఘ నేతలు కొండూరు పాలిశెట్టి, పామంజి శేషయ్య, కొమారి విజయమ్మ, రామాని నారాయణ, భక్తాని శ్రీను, ఆవల వెంకటరమణ ఉన్నారు.

హాల్ టికెట్స్ పొందడి..

ప్రజాశక్తి-కందుకూరు

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం ఈనెల 30న పాలిసెట్ 2025 పరీక్ష జరుగుతుందని కందుకూరు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు తమ హాల్ టికెట్ లను అధికారిక వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం పాలిటెక్నిక్ కళాశాలను సంప్రదించాలని ఆయన సూచించారు.

సిఎం పర్యటన ఏర్పాట్లపై 'ఆనం' సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : సిఎం నారా చంద్రబాబునాయుడు ఆత్మకూరు పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్,ఎస్పిలకు సూచించారు. శనివారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఆత్మకూరు పర్యటన ఏర్పాట్లపైకలెక్టర్ ఆనంద్, ఎస్ఫి కష్టకాంత్‌తో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమాలోచనలు చేశారు. మంత్రి ఆనం మాట్లాడుతూ మే 1న ఆత్మకూరులో సిఎం పర్యటన ఉన్న నేపథ్యంలో రూట్‌మ్యాప్, బందోబస్తుతో పాటు పలు అంశాలను ప్రధానంగా చర్చించారు. ఆత్మకూరులో బిసి రెసిడెన్షియల్ హాస్టల్ వద్ద హెలీప్యాడ్, నారంపేటలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారం భోత్సవం, పైలాన్ ఏర్పాటు, మేడే సందర్భంగా నారంపేట ఎంఎస్ఎంఈ పార్కు వద్ద ఆటో కార్మికులు, గహనిర్మాణ కార్మికులు, ఇతర కార్మి కులతో

కలెక్టర్, ఎస్పీతో చర్చిస్తున్న మంత్రి 'ఆనం'

ముఖాముఖి, నెల్లూరుపాలెం ఎస్‌టికాలనీలో పింఛన్ల పంపిణీ, ఆత్మకూరు ఎఎంసి గ్రౌండ్‌లో ప్రజావేదిక, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాట్లపై మంత్రి ఆనం చర్చించారు.. నెల్లూరు పాలెం ఎస్‌టి కాలనీ లో పెన్షన్ ల పంపిణీ,యువత తో ముఖాముఖి ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలన్నారు. శాఖలవారీగా నివేదికలు తయారు చేసి ముఖ్యమంత్రికి అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ముగిసిన స్మార్ట్ వెండర్ల శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలను తయారుచేయాలనే ముఖ్యమంత్రి ఆశయాలకు అంకురార్పణగా నెల్లూరు లో స్మార్ట్ స్ట్రీట్ ను ప్రారంభిస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.శనివారం నగరపాలక సంస్థ కార్యాల యంలో మెప్మా ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండార్స్ కు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ మహిళలు సాధారణంగా చేసే చిన్న చిన్న వత్తులు కాకుండా పెద్ద పెద్ద వ్యాపారాలు చేసే స్థాయికి ఎదగాలనేదే తన అభిమతమన్నారు. వ్యాపారం విజయవంతంగా నిర్వహించాలంటే కొద్దిగా మెళకువలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా పురోభివద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివద్ధి పథంలో ముందుంటుందని ముఖ్యమంత్రి నమ్మకమన్నారు.

స్మార్ట్ బజార్ల నిర్వహణ :స్వయం సహాయక గ్రూపుల మహిళలతో దేశంలోనే మొట్టమొదటిసారిగా నగరంలో స్మార్ట్ బజార్లను నిర్వహిస్తున్నామన్నారు.నగరానికి వచ్చిన ప్రతి ఒక్కరూ స్మార్ట్ బజార్లను సందర్శించే విధంగా వాటిని నిర్వహించాలన్నారు. దేశానికే తలమానికంగా నిలిచే స్మార్ట్ బజార్ల నిర్వహణతో ఇతర రాష్ట్రాలకు ఒక మోడల్ గా నిలిచిపోతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. మెప్మా పీడీ రాధమ్మ, మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, స్టేట్ మిషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సుధీర్ వర్మ ఉన్నారు.

పర్యాటకులను రక్షించిన

రవాణా కార్మికులకు హ్యాట్సాఫ్

ప్రజాశక్తి -నెల్లూరు :శ్రీనగర్లో మానవత్వం.. సామరస్యంతో ఆటో రిక్షా డ్రైవర్లు అందించిన మద్దతును ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రశంసించిందని ఎ ఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి తర్వాత వారు స్వచ్ఛందంగా పర్యాట కులకు విమానాశ్రయం, రైల్వే స్టేషన్లకు ఉచిత రవాణాను అందించడం అభినందనీయమన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని, అత్యంత గర్హనీయమన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కమిటీ సమావేశం మాలకొండయ్య అధ్యక్షతన శనివారం జరిగింది ఆ సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కట్ట సుబ్రహ్మణ్యం, జిల్లా ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యదర్శి ఏ కష్ణయ్య, సిఐటియు పట్టణ బాధ్యులు ఎస్సే గౌస్ పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాశ్మీరు ఉగ్రవాద దాడుల్లో చనిపోయిన వారికి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. మే 20వ తేదీన జరిగే జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, డిపో కార్యదర్శి డి రమణయ్య మాట్లాడారు. మే 29వ తేదీన కందుకూరు డిపో ఎస్‌డబ్ల్యుఎఫ్ మహాసభ జరుపుతామన్నారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిన మే 20వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బుక్లెట్స్ ను ఆవిష్కరించారు.కందుకూరు డిపో ఎస్డబ్ల్యుఎఫ్ కమిటీ సభ్యులు భాషా,జి సురేష్ ,వేమూరి వెంకటేశ్వర్లు ,రబ్బాని, కేఎస్ రావు ,ఎంకె రావు, మనోహర్ పాల్గొన్నారు.

రోస్టర్‌లో అసమానతలు తొలగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ పాయింట్ లో మాదిగలకు అన్యాయం జరుగుతుందని వెంటనే ఈ అసమానతలు తొలగించాలని డిమాండ్ చేశారు. నగరంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శనివారం మాదిగ జెఏసి నేతల సమావేశాన్ని నిర్వహించారు. సుబ్బయ్య మాట్లాడారు. రోస్టర్ లో మాదిగలకు ఆరు శాతం, మాలలకు 8 శాతం ఇవ్వడం సరికాదన్నారు. మాదిగలకు న్యాయం చేసే వరకు తమ పోరాటం సాగుతుందన్నారు. ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరు పోగు వెంకటేశ్వ రావు మాదిగ, ఎస్సీ ఎస్టీ, బిసి యునైటెడ్ ఫోరం నేతలు డేగ రవి రాఘవేంద్ర, విజయ్ కుమార్, మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, మాదిగ జేఏసీ నేతలు కొమ్మల కష్ణయ్య, జనార్ధన్,గడ్డం శేఖర్, రత్నయ్య,అంకయ్య ,లక్ష్మయ్య, రియాజ్ ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : పేదవారి సహాయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో బాగంగా కందుకూరు పట్టణంలో ప్రతి ఇంటిలో బట్టలు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి శనివారం అందించడం జరిగింది.సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ బట్టలని ఊరిబయట నివాసం ఉండే వద్దులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మేము సైతం అంటూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషఉద్దీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ పార్కు పున:ప్రారంభం

నెల్లూరు : నగరంతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను సమగ్రంగా అభివద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యం అందించ చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శనివారం నగరంలోని 9 వ డివిజన్ రాయపాలెంలో అభివద్ధి చేసిన అంబేద్కర్ పార్క్ ను పునఃప్రారంభించిన మంత్రి నారాయణ అనంతరం సంతపేట లోని చేపల మార్కెట్ ను పరిశీలించి అక్కడి దుకాణాదారులతో వారి సమస్యల గురించి తెలుసు కున్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనురాధ విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

చిరు వ్యాపారులు ఐక్యంగా ఉండాలి: సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు

మద్రాసు బస్టాండ్ మార్కెట్ పరిధిలో ఉండే కార్మికుల, చిరు వ్యాపారులు ఐక్యంగా ఉండాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం మద్రాసుబస్టాండ్ మార్కెట్ పరిధిలో ఉన్న కోనేరు మార్కెట్ చిరువ్యాపారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు మార్కెట్ సిఐటియు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కోనేరు మార్కెట్ చిరు వ్యాపారుల జనరల్ బాడీ సమావేశం సిఐటి యు ఆధ్వర్యంలో ఏ. మోహన్ అధ్యక్షతన కోనేరు మార్కెట్ పరిధిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి

మాట్లాడుతున్న సిఐటియు
జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

కే. అజయ్ కుమార్ మాట్లాడుతూ బస్టాండ్ పరిధిలోని ఏసీ మార్కెట్, కోనేరు మార్కెట్, బయట కొన్ని వందల మంది ఆకుకూరలు, కాయగూరలు అమ్ముకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. వీరందరూ కూడా కలిసికట్టుగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని, మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం 18 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు, కార్యదర్శిగా ఏ. మోహన్, కే. సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కె. పెంచల నరసయ్య, కే. సతీష్, పులిమి నరసింహారెడ్డి, పీ. గిరిబాబు, కే. భాస్కర్ రెడ్డి, ఎన్ వి రమణయ్య ఉన్నారు.

విద్యుత్ సరఫరా అస్తవ్యస్తం..

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజం

ప్రజాశక్తి -గుడూరు : విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రక్షిత నీటి పథకాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని సర్పంచులు అధికారులపై ధ్వజమెత్తారు. గుడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వ రరావు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది మండలంలోని చేవూరులో చిన్న లాటరీ పి లో విద్యుత్తు తీగలు వేలాడుతూ ఒకదానికి ఒకటి రాసుకోవడం వల్ల తరచుగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఫలితంగా రక్షిత నీటి పథకాలు పనిచేయకపోవడం వలన గత నెల రోజులుగా చేవూరు ప్రజలకి తాగునీరు అందించలేకపోతున్నామని సర్పంచి శెట్టిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.మండలంలో సుమారు 4000 మంది కుటుంబాలు వారు తమ రేషన్ కార్డులను ఈ కేవైసీ చేయించుకోకపోవడం వల్ల నష్టపోయే ప్రమాదం ఉందని తహశీల్దార్ జి స్వర్ణ తెలిపారు. . సభ దృష్టికి వచ్చిన సమస్యలకు పరిష్కారం చూడాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఎఒ రవికుమార్ ఆర్డబ్ల్యూఎస్సీ జై సాగర్ ఏపీఒ వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటేశ్వరరావు

లతా చంద్రశేఖర్‌కు పురస్కారం

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని చాగొల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్ ఉత్తమ నాయకత్వ సేవా పురస్కారానికి ఎంపి కయ్యారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాలు సందర్భంగా ఒంగోలు మల్లయ్య లింగ భవన్‌లో సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో లతా చంద్రశేఖర్ కు ఉత్తమ నాయకత్వ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తదితర ప్రముఖులు లతా చంద్రశేఖర్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలు అందు కోవాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ఉలవపాడు మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు, తదితరులు లతా చంద్రశేఖర్ కు ఉలవపాడు మండల పార్టీ తరపున



పురస్కారం అందుకుంటున్న దృశ్యం

అభి నందనలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు పరిష్కారం

నెల్లూరు :తాను ఎన్నికల సమయంలో 94 వేల ఇల్లు తిరిగానని, వారికి ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒక్కటి నెరవేరుస్తానని, నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ తెలిపారు. శనివారం స్థానిక గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో అధికారులు, కార్పొరేటర్లు సచివాలయ సిబ్బందితో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ 2014-19 లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో పాఠశాలలను పార్కులను సెంట్రల్ డివైడర్లను, 5వేల కోట్ల నిధులు వెచ్చించి అభివద్ధి చేశామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ డిప్యూటీ మేయర్ తహసీన్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధ, టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో ఆదివారం జరిగే ఇండియాలో ఇప్పుడేం చేయాలి? పుస్తకావిష్కరణ సభ కరపత్రాలను అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐడి ఆసోసియేషన్ మాజీ అధ్యక్షులు గేరా చిరంజీవి మాట్లాడుతూ ఇండియాలో ఇప్పుడేం చేయాలి? పుస్తక రచయిత సాధు మాల్యాద్రి భారతదేశం యొక్క చరిత్ర గురించి చక్కగా వివరించారన్నారు. బి టి ఏ నాయకులు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ కందుకూరు స్వర్ణ ప్యాలెస్ లో జరుగు పుస్తకావిష్కరణ సభకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు ఎక్కువమంది పాల్గొని సభని విజయవంతం చేయాలని కోరారు గాండ్ల హరి ప్రసాదు, అంబేద్కర్ యూత్ నాయకులు రాము ,మల్లికార్జున్, కొండలరావు, మాజీ కౌన్సిలర్ ఆర్ అయ్యన్న ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటేశ్వరరావు

ప్రభుత్వ కార్యాలయాల పక్కనే పందుల పెంపకం..

ప్రజాశక్తి గుడూరు రూరల్ : గుడూరు మెయిన్ బజార్ నుంచి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే మార్గమధ్యంలో రైతు భరోసా, సచివాలయం కేంద్రాలను గత ప్రభుత్వం నిర్మించింది. ఆ నిర్మాణాలు మధ్యంతరంగా ఆగిపోవడంతో అక్కడ కొందరు పందుల పెంపకాన్ని చేపట్టారు. దీంతో అక్కడి నుంచి వెలువడే దుర్వాసన అటుగా వెళ్లే వారు భరించలేకపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఆనుకొని బీసీ హాస్టల్ లో చదువుకునే పిల్లలు ఆ దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు అక్కడ ఉండటంతో నిరంతరం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో వారు ఆ దుర్గంధాన్ని భరించలేక ఇబ్బందులు పడుత ున్నాకు .ఈ నేపథ్యంలో సంబంధిత అధి కారులు పందులు పెంపకం వారిపై తగు చర్యలు తీసుకుని అక్కడనుండి ఆ పందులను తొలగించాలని సిపిఎం జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు, రైతు సంఘ నాయకులు దామా కిష్టయ్య, పలువురు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

సైబర్ నేరగాళ్లు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : ఇన్వెస్ట్మెంట్ పేరుతో అదనపు ఆదాయం పొందొచ్చని ఆశ చూపి నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరస్తులను పోలీసులు అరె

2029లో జగన్ ప్రభుత్వమే..

ప్రజాశక్తి-ఉదయగిరి : 2029న రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిచి ప్రభంజనం సృష్టించడం తథ్యమని మాజీ ఎంపిపి వైసిపి రాష్ట్ర ప్రచార ఉపాధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్టానం ఆయనకు ఇచ్చిన పదవుపై శనివారం ఆయన స్వగృహంలో మండల వైసిపి నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేజర్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మొదటిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన ఇచ్చిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి సహరించిన జిల్లా నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామపంచాయతీ నుండి ఆయన స్వగృహం వరకు నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి జై మేకపాటి నినాదాలతో బస్టాండ్ సెంటర్ దద్దరిలించారు. వైసిపి మండల కన్వీనర్ మండల సిఎం ఓబుల్ రెడ్డి ఉపాధ్యక్షులు బాలిబోయిన శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి, సర్పంచులు గౌస్ మొహిద్దీన్, ఎం.తిరుపతి, ఉపసర్పంచ్ షేక్ మూర్తుజా హుస్సేన్, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరి హరి, నాయకులు షావుకారు రియాజ్, గురవయ్య, గడ్డం హజరత్, రాజారెడ్డి, బాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు ఆహ్వానం



ప్రజాశక్తి వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, పెద్దిరెడ్డిపల్లి నాయకులు నాదెండ్ల రాజా, అడుసుమల్లి రాజేంద్ర, అడుసుమల్లి వెంకటనారాయణ విజయమూరులోని టిడిపి ప్రధాన కార్యాలయంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. 30వ తేదీ నుంచి మే 4వ తేదీ వరకు జరగనున్న అంకాలమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. అదేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్సీ బీద రవిచంద్ర యాదవ్‌ను, కనిగిరి ఎంఎల్ఎ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని ఆహ్వానించారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మండల అధ్యక్షురాలు మేకల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ బోగోలు మండలంలోని పలు సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు పార్లమెంట్ రావి విజయ్‌యాదవ్, జెడ్‌పిటిసి కీర్తన, వైసిపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఎంపిటిసి, ఎకె సుందర్ రాజ్, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, ఎలక్ట్రికల్ ఎఇ జడ రాయ, మండల వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి, అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, టిడిపి, వైసిపి తదితరులు పాల్గొన్నారు.

'వెంకట అభ్యాస' విద్యార్థుల అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-కావలి : ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో కావలి వెంకట అభ్యాస స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి అద్భుతాలు సృష్టించారు. ఈ స్కూల్ విద్యార్థిని వై. మోహన లక్ష్మి ప్రణవి 589/600 మార్కులు సాధించి, ప్రథమ ర్యాంక్ సాధించి, పాఠశాల కీర్తి బావుటా ను ఎగురవేసింది. వి.ఎ.ఎస్. విద్యార్థులు ఏ.అక్షిత 585/600, ఎస్.కె. ఎం.నసీరుద్దీన్ 581/600, మరోవిద్యార్థి ఎం. హర్షవర్ధన్ 579/600, సి.హెచ్. శివకార్తీక్ 567/600,వి. దిలీప్ 564/600, ఎస్.కె.ఎ. సుల్తానా 555మార్కులు సాధించారు. 9మంది విద్యార్థులు 550 పై గా మార్కులు సాధించగా,14 మంది500 కి పైగా మార్కులు తెచ్చుకోగా, మరో 8మంది 400కి పైగా మార్కులు సాధించారు. కాగా పరీక్షకు హాజరైన అందరు విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఇంతటి ఘన విజయాలను సాధించిన విద్యార్థులను కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఘనంగా అభినందించారు. డిఇఒ బాలాజి, కావలి ఆర్.డి.ఒ. ఎం. సన్నిపంశీకృష్ణ, ఎంఇఒలు ఎం.వెంకటసుబ్బయ్య, బండి గోవిందయ్య, పాఠశాల కరెస్పాండెంట్ బి.కొండపనాయుడు ఘనంగా అభినందించారు.

స్వచ్ఛంద రక్తదానం

ప్రజాశక్తి-కావలి : కావలి రెడ్‌క్రాస్ భవనంలో హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థలో క్రియాశీలక సభ్యులు మారుబోయిన నాగరాజు, నీలిమ 22వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా, నాగరాజు 19వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే నాగరాజుకు ప్రియమిత్రులు, హ్యాపీ సేవా సంస్థ ఉపాధక్షులు విజయ్ దేవరకొండ 12వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్. బాషా, అధ్యక్షులు సయ్యద్ ఘని బాషా మాట్లాడుతూ రక్తదానం చేయడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. జాగో సేవా సంస్థ షేక్ జమీర్, పూల చానా, భరత్ కుమార్, స్టాఫ్ నర్స్ జె.శేషమ్మ పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది..

ప్రజాశక్తి-కావలి : వేసవికాలంలో రక్త కొరతను నివారించేందుకు తమ ఆసుపత్రి సిబ్బంది ముందుకు వచ్చినట్లు డాక్టర్ ఉమాచంద్ తెలిపారు. శనివారం డాక్టర్ ఉమాచంద్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తన రక్తదానంతో డాక్టర్ ఉమాచంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అన్ని రక్త కేంద్రాలలో రక్త కొరత ఏర్పడుతుందన్నారు. విద్యా సంస్థలకు సెలవులు, ఇతర కారణాల వల్ల రక్తకొరత ఏర్పడుతుందని, అందువల్ల తలసేమియా బాధిత చిన్నారులతో పాటు, ప్రసవించే తల్లులు, రోడ్డు ప్రమాద బాధితులు ఇబ్బందులకు గురవుతారని, ఆ రక్తకొరతను నివారించేందుకు తాము సైతం ముందుకొచ్చి శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తలసేమియా ఆసుపత్రిలో దాదాపు ప్రతిరోజూ రక్తలేమితో ఉన్న చిన్నారులకు ఉచితంగా వైద్యుల పర్యవేక్షణలో రక్తం ఎక్కిస్తున్నామన్నారు. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) సహకారంతో వివిధ ప్రయివేట్ ఆసుపత్రుల నిర్వాహకులు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. వేసవి తాపాన్ని సైతం లెక్కజేయకుండా రక్త కేంద్రాలలో రక్తకొరతను నివారించేందుకు ముందుకు వస్తున్న రక్తదాతలను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 44మంది రక్తదానం చేయగా, రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘనాథ్, రెడ్‌క్రాస్ కోశాధికారి అరికట్ల మధుసూదన్ రావు కూడా రక్తదానం చేసి రక్తదాతలను ప్రోత్సహించారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఫయాజ్, పిఆర్ఒ వేణుగోపాల్ రెడ్డి, కావలి రెడ్ క్రాస్ వైస్‌చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఏ మధుసూదన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు సరఫరా

ప్రజాశక్తి -అనంతసాగరం : మండలంలోని కమ్మవారి పల్లి, సోమశిల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, రాబోయే ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామానికి 20 చొప్పున భూసార పరీక్షలు కేటాయించడం జరిగిందని, రైతు సోదరులు గ్రామ వ్యవసాయ సహాయకులతో కలిసి మట్టి నమూనాలు సేకరించుటకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో దియ్యాల ప్రసాద్, శివారెడ్డి, కీర్తన, విఎఎలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు ఉపయోగకరం



ప్రజాశక్తి-కోవూరు : రైతులు ప్రకృతి వ్యవసాయ దిగుబడులు పెంచేందుకు కృషి చేయాలనీ ఇందిరావతి కోరారు. మండలం లోని లేగుంటపాడు గ్రామంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం రైతులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.అందులో బాగంగానే రైతులతో మాట్లాడారు ప్రకృతి వ్యవసాయ దిగుబడులు పెంచేందుకు భూసారవంతం పెంచేందుకు ప్రతి ఒక్క రైతు నవధాన్యాల సాగు విధానాన్ని పాటించవల్సిందిగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలియజేశారు.కార్యక్రమంలో వేము ఉమామహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని బైరవరం, సోమలరేగడా గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో వరి పంటకి ప్రత్యామ్నాయంగా సాగు చేయాల్సిన పంటల సాగుపై, భూసార పరీక్షలపై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నర్రవాడ సచివాలయం కేశవ, తెడ్డుపాడు సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫాజిమా బేగం, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి ఇందుకూరుపేట

ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శనివారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో అనేక ప్రజాసమస్యలు వెలువడ్డాయని, వాటికి ప్రభుత్వం ఇప్పటికీ పరిష్కార మార్గం చూపలేదని అన్నారు. ముఖ్యంగా మండలం లో గంగపట్నం పల్లిపాలెం బ్రిడ్జ్, ముదివర్తి, ముదివర్తిపాలెం కాజ్వే, పెన్న పొర్లుకట్ట రివిట్‌మెంట్ వాల్ పనులు ఇప్పటికీ అలానే ఉన్నాయన్నారు. ప్రజలు ఈ సమస్యలతో తీవ్రంగా ఇబ్బం దులు పాలవుతున్నారన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై సిపిఎం తమ గళం విప్పుతోందని, కానీ ప్రభుత్వంలో మాత్రం చలనం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం వీటికి బడ్జెట్ కేటాయించి త్వరితగతిన పనులు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో శ్మశాన స్థలాన్ని ఆక్రమించారని వాటిని వెంటనే ప్రభుత్వం స్వాధీనపరచు కోవాలన్నారు. మే 1వ తేదీన పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలు మండలం లో జరపాలని పిలుపునిచ్చారు. సుందరయ్య అడుగుజాడల్లో తామంతా నడుస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పడమటి నాయుడుపల్లి సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల ప్రకారం సచివాలయ సిబ్బంది ఉదయం 10గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉండగా 12గంటలు అయినా సచివాలయం గేటు తీయలేదని గ్రామస్తులు ఆరోపించారు. శనివారం మధ్యాహ్నం ఓ వ్యక్తి కులం సర్టిఫికెట్ కోసం సచివాలయం వెళ్లగా తాళాలు వేసిఉండడంతో చేసేది లేక వెను తిరిగి వెళ్లాడు. వెటర్నరీ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఏఎస్ఎం ముగ్గురూ ఫీల్డ్ వర్క్‌లో ఉన్నారు. ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ సర్వేయర్ వారి సచివాలయాల్లో ఉన్నారు. ఐదు రోజులుగా సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవలు అందించలేని సచివాలయం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని ఆరోపించారు. అధికా రులు స్పందించి సచివాలయ సిబ్బంది అందు బాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని కోరారు.

నేడు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

విట్స్ కాలేజీ పక్కన గ్రౌండ్‌లో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఉదయం 7 గంటలకు వికలాంగులకు ఎలక్ట్రానిక్ ట్రైసైకిళ పంచానున్నారని దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు, టిడిపి నాయకులు మండవ వెంకట్రావు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫోన్ వచ్చిన ప్రతి దివ్యాంగుడు గ్రౌండ్‌లోకి రావలసిందిగా పిలుపునిచ్చారు. అలా వచ్చిన వారికి మాత్రమే ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్ ఇవ్వబడుతుందని తెలిపారు. ట్రై సైకిల్ అందుకొనే ప్రతిఒక్కరూ ఒక వ్యక్తిగత సహాయకుడుతో రావాలన్నారు. ఉదయం టిఫిన్ సౌకర్యం, మధ్యాహ్నం భోజన సౌకర్యం, ఆటో రవాణాకి రూ.1000 ఇవ్వబడుతుందని తెలిపారు. సుమారు 175 నుండి 200 ట్రై సైకిల్ వరకు 27వ తేదీన పంచటం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు నెల్లూరు పార్లమెంటు పరిధిలో 1000 ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్ వరకు జిల్లా ఎం.పి., టిడిపి ఇన్‌చార్జి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ సొంతనిధుల నుంచి దివ్యాంగులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు ఎంతైనా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రుణపడి ఉన్నామన్నారు. అదేవిధంగా దార్శనికుడు, ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి మానవతావాదులను తమ ఎంఎల్ఎలుగా, ఎంపిలుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు ఎంతో రుణపడి ఉన్నామన్నారు. దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి కావలి అభివృద్ధిలో శరవేగంతో ముందుకు దూసుకుని పోతున్నారని, రోడ్ల అయితే ఏమీ, మంచినీటి వసతులు అయితేనేమి ఆపదలో వాళ్ళకి సిఎం రిలీఫ్ ఫండ్ కేవలం అయితేనేమి, మేటి దిట్ట అన్నారు. రాబోయే రోజులలో ఎంఎల్సీ బీద రవిచంద్ర కృత్రిమ అవయవాలు ఇవ్వడానికి ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. కనుక ఇలాంటి ప్రజా ప్రతినిధులకు నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లు పదవులు ఇవ్వటం ఎంతో సమంజసమైందన్నారు. రాష్ట్ర ప్రజలు, కావలి ప్రజలు లోకేష్.కి చంద్రబాబు నాయుడుకి ఎంతో రుణపడి ఉన్నామని మండవ వెంకట్రావు తెలిపారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో అన్ని పాఠశాలలకు కళాశాలలకు సెలవులు ఇవ్వడం జరిగిందని, తమ బిడ్డలు ఈత కొట్టేందుకు చెరువులు, కాలువలు దగ్గరకు వెళ్లకుండా.తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు సిఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు మోటార్ వాహనాలను ఇవ్వకూడదన్నారు. ఒకవేళ వారు వాహనాలు నడిపే సమయంలో ఏమైనా ప్రమాదాలు జరిగితే ఆ బాధ్యతను తండ్రులే వహించాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ బిడ్డలకు మైనర్ తీరిన తర్వాత లైసెన్స్ పొంది అనంతరమే వారికి వాహనాలు ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ఉన్నారు.

ఉగ్రదాడిపై పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి-కావలి

కావలిలో..

జమ్మూ కాశ్మీర్ పహల్గంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఉదయగిరి రోడ్డు సెంటర్ అంబేద్కర్ బొమ్మవద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద దాడులను అణిచివేసే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు మాజీ నాయకులు కరవది భాస్కర్, సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, బి రమణయ్య, ప్రజాసంఘాల నాయకులు మధు, పి.వెంకటేశ్వర్లు, మేడ వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో లౌకిక రాజ్యంగా పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కాశ్మీర్ పెహల్గంలో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడులకు నిరసనగా పెద్ద మసీదు సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడారు. కార్యక్రమంలో హిందూ, ముస్లిములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని నశించేలా చర్యలు తీసుకోవాలని టిడిపి బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని పెహగాంలో జరిగిన ఉగ్రవాదం చర్యలకు నిరసనగా శనివారం కూటమి ప్రభుత్వం టిడిపి, బిజెపి జనసేన పార్టీలు నాయకులు కలిసి బోగోలు మండలంలో బిజెపి కార్యాలయం నుండి టిడిపి కార్యాలయం వరకు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్, సుధీర్ బాబు, ఎల్.కిషోర్, పిలిప్, సుధాకర్, బోగిరి ప్రభాకర్, నాగరాజు, వెంకట్రావు, వీరభట్ల, ఏ, సురేష్, మహమ్మద్ భాషా, బిజెపి జిల్లా నాయకులు నూకసాని శ్రీనివాసులు, జనసేన నాయకులు సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : పాకిస్తాన్ పెంచిపోస్తున్న ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలని మైనార్టీ నాయకులు షేక్.నూరుద్దీన్ పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు మద్దతుగా శనివారం ముస్లిం మైనార్టీ నాయకులతో కొవ్వొత్తులతో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్, జహీర్, మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు దాసరి సునీల్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సహా తొలగించాలని కోరారు. హ్యూమన్ రైట్స్ జిల్లా సంయుక్త కార్యదర్శి బత్తుల రవిచంద్ర, బిట్రా నాగులు సుభాని, సిరాజ్, గౌస్ బాషా, నిజాముద్దీన్, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ఆవాజ్, సిఐటియు, యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కాశ్మీర్ లోయలో పెహల్గామ్ దాడిలో మృతి చెందిన వీరులకు నివాళులర్పిస్తూ కోవూరు మందబయల్ సెంటర్ నుంచి బజార్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఉగ్రవాదం నశించాలి అనే నినాదాలిచ్చారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, న్యాయవాది, ఐద్వా నాయకురాలు జక్కా శేషమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్‌కె బాబు, రమేష్, అప్రోజ్, ఆర్.వెంకటేశ్వర్లు, యు.వి. రమణయ్య, ఆవాజ్ జిల్లా నాయకులు చాన్‌బాషా, పాతిమా, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలి, నాగిరెడ్డి, భారతి, వెంకటేశ్వర్లు, జయప్రకాష్, మాల కొండయ్య, జెవివి నాయకులు, షేక్ ఖాజావలి, వెంకయ్య, సిఐటియు నాయకులు, సురేష్, విజయ్, సర్దార్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

'గీతాంజలి' కాలేజీ ఆధ్వర్యంలో

జెఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-నెల్లూరు : కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి అత్యంత దుర్మార్గమైన చర్య అని జెట్టి శేషారెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్ర రాజగోపాల్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్యని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు జయరామి రెడ్డి, నరసింహారెడ్డి, ఆర్ నగేశ్, జెవివి నాయకులు రాము, ప్రజాశక్తి, జెఎస్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బందిచే పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, వివిధ శాఖల విభాగాధిపతులు డాక్టర్ పెంచలరెడ్డి, డాక్టర్ పి. రవికుమార్, డాక్టర్ పి, బాబు, పి. వక్రపాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర

ప్రజాశక్తి ఇందుకూరుపేట

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను వేణు

విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ పోరాడుతుందని విద్యార్థులను చైతన్య పరుస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర పేర్కొన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులలో భాగంగా రెండవ రోజు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్ను నరేంద్ర మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కేవలం విద్యార్థులకు సెలవులు లేదా విద్యార్థుల సమస్యలపై ధర్నాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థులని చైతన్యపరిచేందుకుగాను నిత్యం కృషి చేస్తుందన్నారు. యోగా శిక్షణా తరగతులు విద్యా భవిష్యత్తును సరైన మార్గంలో ఉంచేందుకు ఉపయోగపడతాయని, అలాగే ఈ శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఏదైతే ప్రస్తుతం విద్యార్థులు సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించేందుకు ఖచ్చితంగా కూడా ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు. దాదాపు ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ఇప్పటికి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న ఈ రోజుకి కూడా విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు ఏవీ కూడా నెరవేర్చుకోకుండా కాలం గడుపుతుందన్నారు. అధికారంలోకి రాకముందు ప్రతిఒక్క విద్యార్థికి కూడా తల్లికి వందనం పేరుతో రూ.15000 చొప్పున ఇస్తామని అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే 77జిఒను రద్దు చేస్తామని హామీలు ఇవ్వడం జరిగిందనీ అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం సంవత్సరకాలం పూర్తవుతున్న, విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులకి ఇచ్చిన హామీలేవి కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే ఇప్పటికైనా విద్యార్థులకు ఇచ్చిన హామీలు వెంటనే రాష్ట్ర ప